# India and Bhutan sign MoU for developing cooperation in the areas of Environment

June 18, 2021

# పర్యావరణ రంగంలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి సంబంధించి భారత్ మరియు భూటాన్ మధ్య ఎంఓయూపై సంతకాలు

జూన్ 18, 2021

భారత్ మరియు భూటాన్‌లు పర్యావరణ రంగంలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి సంబంధించి అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నాయి. ఈ ఎంఓయూపై భారత్ తరఫున కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ ప్రకాశ్ జవదేకర్ అలాగే భూటాన్ తరఫున విదేశీ వ్యవహారాల మంత్రి మరియు జాతీయ పర్యావరణ కమిషన్ ఛైర్‌పర్సన్ లయాన్పో డా. టాండీ డోర్జీ వర్చువల్‌గా సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా శ్రీ ప్రకాశ్ జవదేకర్ మాట్లాడుతూ, ఈ ఎంఓయూ అనేది వాతావరణ మార్పులు, వ్యర్థాల నిర్వహణ తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకారానికి సంబంధించి కొత్త మార్గాలను తెరుస్తుందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న సంబంధాలను ఆదర్శవంతమైనవిగా అభివర్ణిస్తూ, వాతావరణ మార్పులతో సహా పర్యావరణ సంబంధ అంశాలపై భూటాన్‌తో కలిపి పనిచేయాలని భారత్ కోరుకుంటోందని ఆయన చెప్పారు.

భారత్ మరియు భూటాన్ మధ్య భాగస్వామ్యం అలాగే తోడ్పాటు, వాయు కాలుష్యాన్ని నివారించడం, వ్యర్థాల నిర్వహణ, రసాయనాల నిర్వహణ, వాతావరణ మార్పులు తదితర రంగాల్లో అత్యుత్తమ విధానాలను ఇచ్చిపుచ్చుకోవడాన్ని మరింత పెంపొందించుకోవడానికి ఈ ఎంఓయూ ఒక వేదికగా నిలుస్తుంది. పరస్పర ప్రయోజనం కలిగిన రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టులకు ఇది అవకాశాలను కూడా అందిస్తుంది. అంతేకాకుండా ఈ ఎంఓయూ సాంకేతిక, శాస్త్రీయ మరియు నిర్వహణ సామర్థ్యాలను బలోపేతం కూడా చేయనుంది అలాగే ఇరు దేశల మధ్య పరస్పర ప్రయోజనకరమైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు పర్యావరణ రంగంలో సహకార విభాగాల విస్తరణకు దోహదం చేయనుంది.

**న్యూఢిల్లీ**

**జూన్ 18, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.